# దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

కరీమాబాద్, అక్టోబర్ 12 : ఉర్సు రంగలీలా మైదానంలో తెలంగాణ రాష్ట్ర పండుగ సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం ఉర్సు రంగలీలా మైదానం దసరా ఉత్సవ సమితి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి ఉత్సవ ఆల్బంను అందజేసి, ఉత్సవాలకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు ఉత్సవాల నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాగపురి సంజయ్‌బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్నగౌడ్, సహాయ కోశాధికారి వీ శివమూర్తి, ఉపాధ్యక్షుడు గోనె రాంప్రసాద్, నాగపురి రంజిత్, పొగాకు సందీప్, డీ వెంకటేశ్వర్లు కార్యనిర్వాహక కార్యదర్శులు బీ వాసు, పీ అజయ్, బత్తిని అఖిల్, నాగపురి అశోక్, సహాయ కార్యదర్శులు నాగపురి మహేశ్, గట్టు గోవర్ధన్, నాగపురి సంతోష్ ఆర్గనైజర్లు పొగాకు చిరంజీవి, బిట్ల క్రాంతి, బత్తిని రవిచందర్, పార్వతీకృష్ణంరాజు, మోడెం రాజశేఖర్, బత్తిని రంజిత్, బీ మనోహర్, కే వంశీ, బీ నాగరాజు, ఏ కృష్ణమూర్తి, గట్టు బాల సాయి, జయ మహేశ్ పాల్గొన్నారు.


మంత్రి దయాకర్‌రావుకు ఆల్బమ్ అందజేస్తున్న దసరా ఉత్సవ కమిటీ సభ్యులు

# పనులు త్వరగా పూర్తి చేయాలి

- డీఆర్ఎం భరతేశ్‌కుమార్ జైన్
- వరంగల్ రైల్వేస్టేషన్ పరిశీలన..

ఖిలావరంగల్, అక్టోబర్ 12 : వరంగల్ రైల్వే స్టేషన్‌ను దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ భరతేశ్‌కుమార్ జైన్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం ఆయన కాజీపేట, మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో చేపడుతన్న పనులను పరిశీలించేందుకు ప్రత్యేక రైలు ద్వారా వెళ్తూ మధ్యలో వరంగల్‌లో దిగారు. స్టేషన్‌లో కొద్ది రోజులుగా చేపడుతున్న మూడో లైన్ పనులతో పాటు ఫ్లాట్‌ఫాంల సుందరీకరణ పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని , ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట దక్షిణ మధ్యరైల్వే డివిజనల్‌లోని వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, వరంగల్ రైల్వేస్టేషన్ అధికారులు ఉన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న డీఆర్ఎం భరతేశ్‌కుమార్ జైన్

# మహిళా సంఘాల సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**సెర్ప్ ఎస్పీఎం వీరమల్లు**

నర్సంపేట రూరల్, అక్టోబర్ 12 : మహిళా సంఘాల సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించాలని సెర్ప్ ఎస్‌పీఎం వీరమల్లు, డీపీఎం భవానీ అన్నారు. గురువారం మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో నాన్‌ఫాం న్యూ ఎంటర్‌ప్రైజెస్‌లో భాగంగా పలు షాపులను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైయిరీ, కేబుల్ నెట్ వర్క్, కిరాణం, జనరల్ స్టోర్, బార్బర్ షాపులు, స్టోన్ కటింగ్ షాపులు, కటింగ్ మిషన్ల షాపులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకొని ఆర్థికాభివృద్ధి చెందుతూ కుటుంబ స్థితిగతులను మెరుగు పర్చుకోవాలన్నారు. ఆధాయ అభివృద్ధి పనులను మాత్రమే చేయాలని కోరారు. తీసుకున్న రుణాలు సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం కుందేళ్ల మహేందర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు వీణ, అసీనా, వీవోలు భాగ్యలక్ష్మి, అరుణ, రాణి, సీసీ యాకూబ్ తదితరులు ఉన్నారు.


షాపులను పరిశీలిస్తున్న సెర్ప్ ఎస్‌పీఎం వీరమల్లు, డీపీఎం భవానీ

# రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎంపిక


విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కరీమాబాద్, అక్టోబర్ 12 : జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో ద్వితీ యస్థానాన్ని సాధించి 67వ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే అండర్-17 రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి పనికల భవాని ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో సిబ్బంది భవానిని అభినందించారు. మహబూబ్‌నగర్‌లో ఈ నెల 13 నుంచి నిర్వహించనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సైతం ఉత్తమ ప్రతిభతో విజయం సాధించాలన్నారు. పీఈటీ నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Pabba Suresh Babu, S/o: Kailasam, Age: 59 years, Occ: Business, R/o: h.No. 12-144/1, Huzurabad village mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

Open plot to an extent of 378.11 Square yards or 316.149 Square meters, out of survey number 1221/D1, within the boundaries

East: 12-0 GP Road
West: Plot of Thummala Kumaraswamy
North: 12-0 GP Road
South: Plot of Vennam Linga Reddy
Is situated Velair village and mandal of Hanamakonda dist.
Date: 12-10-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

**PUBLIC LEGAL NOTICE**

**TO WHOMSO EVER IT MAY CONCERN:**

This public notice is issued on behalf of my client Smt., Bommagani Sarojana (Vendee), W/o. B.Shekarayya, has entered into property sale agreement with Sr. A. Sudarshan Reddy (Vendor) on 22-7-23, for the below schedule of properties and the vendee paid an advance amount of Rupees 10 lakhs for the same.

**SCHEDULE OF PROPERTY :** 1) All the House bearing H.No. 2-4-616/2 of extent 155.25 square yards with its 3 floors i.e Ground,1st and 2nd floor in survey number 203/A, Waddepally Village and Hanamkonda Mandal and District, along with its open land plot of extent 34 sq. yards in the same survey number (Open plot in the name of vendor's spouse Smt. A. Ramadevi) East : 30 Feet Road, West: House of P.N.Murthy, North: H.No. 2-4-617/1/1 of Dr. Srinivas, South: H.No. 2-4-616/3 of Chary.

3) My client has given legal notice Dt.19-9-23, 10-10-23 to the vendor to take remaining payment and register the above properties in to his name or to return the paid advance to my client & the vendor is desisting from registration .

4) Therefore the general public and the vendor are warned not to enter in to any form of transactions sale, lease, Mortgage, etc.. pertaining to the above, as the same are under the agreement of sale to my client & without my client's consent, & any body, in any form transacts with the above schedule of properties will be liable for the legal proceedings against them.

If any claims or objections persists on the above properties, the same may be informed in writing and with documents to the undersigned within 10 days of this notice.

Dt: 10-10-2023, Warangal.

Sd/- **Dr. SAI PRASAD KOOSAM,** ADVOCATE,
Aprt.No. 503, Thota Enclave, Beside Spencers Mart,
Hanamkonda-506002. Cell: 7981784713

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANAMKONDA**

**E.P. No. 749 OF 2014**
**in O.S. No. 547 OF 2005**

Between:-
M/s. Sakurama Investors
Shivanagar, Warangal rep.by
its partner B. Jagadeeshwar
... Decree holder
And
1) Lyadella Ratnakar
2) Lyadella Ramurthy
3) Lyadella Jaya
...Judgement Debtors

**NOTICE**

To:
**JDR No.1:** Lyadella Ratnakar, S/o. Venkatramaiah, Age: 71 years, Occu: Rtd. Employee, R/o. H.No. 3-47, Gopalpur, Bheemaram, Warangal Dist. (Old), Hanumakonda Dist. (New) presently at Peddakodapaka, Shayampet Mandal Via: Parkal, Warangal District.

పై తెలిపిన JDR No.1 గార్కి తెలియజేయునది ఏమనగా! మీ నుండి రావలసిన బాకీ గురించి దిగువ షెడ్యూలులో వివరంగా చూపబడిన ఆస్తిని అమ్మి పై తెలిపిన డిక్రీ హోల్డర్ గారి తమ బాకీ వసూలు చేయమని పై తెలిపిన E.P. వేసినారు. షెడ్యూల్ ఆస్థి సేల్ నోటీసు మీకు ఎన్ని సార్లు పంపిననూ వాపసు వచ్చినందున ఈ నోటీసు ద్వారా JDR No.1 గారికి తెలియచేయునది ఏమనగా, పై తెలిపిన కేసు దివి: 02-11-2023 రోజున ఉదయం గం. 10.30 ని.లకు పై తెలిపిన గౌరవనీయులైన కోర్టు వారి సమక్షమున మీరు సేల్ నోటీసుకు జవాబు తెలుపుకొనుటకు మీరు స్వయంగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హజరు కాగలరు. లేనిచో మీ పరోక్షములో కేసు నిర్ణయించబడును అని తెలియజేయనైనది.

**షెడ్యూలు:-** హన్మకొండ జిల్లా (వరంగల్ జిల్లా పాతది) & మండలంలోని గోపాలపురం గ్రామం & గ్రామ పంచాయితిలో గల ఇల్లు నెం. 3-47 (పాతది)35-3-47 (పాతది), 35-3-1321 (కొత్తది) గలది 271 చ.గ.ల విస్తీర్ణం గల ఇల్లు మరియు ఖాళీ స్థలం ఈ క్రింది హద్దుల మధ్యస్థమైనది. తూర్పు: 20' రోడ్డు, పడమర: సర్వే నెం. 17 లో స్థలం, ఉత్తరం: రమేష్ రెడ్డి గారి ఇల్లు, పడమర: సి.సీతారామరాజు గారి ఇల్లు.

(కోర్టు వారి అనుమతితో..)

తేది:11-10-2023

ఇట్లు: **ముస్త్యాల శ్రీనివాసులు,** అడ్వకేట్,
ఇంటి నెం. 9-7-11, సాహిత్య నిలయం,
ఎల్లంబజార్, వరంగల్. సెల్: 9849590852.

# కాశీవిశ్వేశ్వరస్వామికి అన్నాభిషేకం


కాశీవిశ్వేశ్వరుడికి అన్నాభిషేకం చేస్తున్న భక్తులు

కాశీబుగ్గ, అక్టోబర్ 12 : నగరంలోని కాశీబుగ్గ ప్రాంతంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో గురువారం మాస శివరాత్రిని పురస్కరించుకుని ఆ పరమశివుడికి అన్నాభిషేకం చేశారు. అలాగే ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అర్చనలు, రుద్రహోమం, అన్నాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీరాముల పెద్దన్న, పుష్ప, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, డాక్టర్ గోనే జగదీశ్వర్, కొమురయ్య, వైకుంఠం, మండల శ్రీరాములు పాల్గొన్నారు.

## వరంగల్ సీపీని కలిసిన దివ్యాంగుడు

కాశీబుగ్గ, అక్టోబర్ 12 : వరంగల్ సీపీగా విధులు నిర్వహించి బదిలీ అయిన ఏవీ రంగనాథ్‌ను గురువారం కాశీబుగ్గకు చెందిన దివ్యాంగుడు సయ్యద్ అసద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పేద, మధ్యతరగతి, దివ్యాంగులకు సీపీ రంగనాథ్ చేసిన సేవలను గుర్తుజేశారు. వరంగల్ నుంచి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమన్నారు. సారు ఎక్కడ పని చేసినా అక్రమార్కుల గుండెల్లో నిద్రపోవాలని కోరారు. పేదలకుమరిన్ని మెరుగైన సేవలు అందించాలని కోరారు.


కార్తీక్‌ను అభినందిస్తున్న హెచ్ఎం

## రగ్బీ పోటీలకు ఇటుకాలపల్లి విద్యార్థి ..

నర్సంపేట రూరల్, అక్టోబర్ 12 : రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి బానోత్ కార్తీక్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోతరాజు రమాదేవి తెలిపారు. గురువారం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆమె వెల్లడించారు. ఈ నెల 13, 14వ తేదీల్లో తొర్రూర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో కార్తీక్ పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని హెచ్ఎం రమాదేవితో పాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. సర్పంచ్ మండల రవీందర్, ఎస్ఎంసీ చైర్మన్ తాళ్లపల్లి అశోక్, ఉపాధ్యాయులు కిరణ్, సుధాకర్, రవీందర్, కుమారస్వామి, లెనిన్, శ్రీనివాస్, శ్రీనివాసాచార్య, రమేశ్, రవికుమార్, ఫాతిమా, రాణి, సుధాకర్, రఘుపతి, ప్రభాకర్, నర్సింహ, తాజుద్దీన్, రాములు, పీఈటీ పెండ్యాల మహేందర్ ఉన్నారు.

**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

**హన్మకొండ –I శాఖ**
**హనుమకొండ**

**అనుబంధం–2A (డిమాండ్ నోటీసు )**

**రుణగ్రహీత:** M/s సరిత టెక్స్‌టైల్స్, ప్రొప్రయిటర్: చిట్యాల సరిత, ప్లాట్ నం. 216A, సర్వే నం. 1791/1, మడికొండ టెక్స్‌టైల్ పార్క్, మడికొండ (గ్రా॥), కాజీపేట (మం), వరంగల్, తెలంగాణ– 506142

**ప్రొప్రయిటర్:** చిట్యాల సరిత, భర్త. రాజారాం, ఇం.నం. 9–100–53, ప్లాట్ నం. 126, ఘట్‌కేసర్, మేడిపల్లి అమి, తెలంగాణ–500098

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

**శ్రీమతి చిట్యాల సరిత, భర్త. రాజారాం** వారు కాలానుగతంగా మా **హనుమకొండ – 2450 శాఖ** నుండి దిగువ రుణాలు/రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు.

| క్ర. సం. | లోన్ నెం. | లోన్ స్వభావం/పరిమితి | మంజూరు తేది | 10-10-2023 నాటికి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|---|---|
| 1. | 2450773004917 | టర్మ్‌లోన్ | 24-04-2019 | Rs.1,18,38,231.00 | 11.15% |
| 2. | 2450755000021 | GECL 1.0 టర్మ్‌లోన్ | 16-06-2020 | Rs.5,53,382.00 | 9.25% |
| 3. | 170001913980 | GECL 1 TL ఎక్స్‌టెన్షన్ | 12-11-2021 | Rs.20,46,650.00 | 9.25% |
| 4. | 125000605744 | OD/OCC | 31-05-2023 | Rs.23,36,945.00 | 10.15% |

పై సదరు రుణం/రుణ సదుపాయాలు మా పేరున మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన సంబంధిత డాక్యుమెంట్ల రూపంలో దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించబడిన ఆస్తులు తనఖా ద్వారా తగు విధంగా సెక్యూర్ చేయబడినవి. నిర్ధేశించిన నియమ నిబంధనల ప్రకారం మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున **28-09-2023**న NPAగా బ్యాంక్ రుణాన్ని వర్గీకరించింది. అందువల్ల ఈ నోటీసు తేదీ నుండి అరవై రోజులలోగా జమ అయిన మరియు అప్పటి వరకు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో మొత్తం బకాయి **రూ. 1,67,75,208/- (ఒక కోటి అరవై ఏడు లక్షల డబ్బై ఐదు వేల రెండు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఇందుమూలంగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. లేని యెడల సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. మా ముందస్తు అనుమతి లేకుండా ఏ విధంగాను షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపుట నుండి ఇందుమూలముగా మీరు నిరోధింపబడుతున్నారు. అమలులో గల సబ్జెక్ట్ చట్టం మరియు/లేదా ఏదేని ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏవేని ఇతర హక్కులకు ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్ములను కోరడమైనది.

శాఖ రికార్డ్‌లో లభించే చివరిగా తెలిసిన మీ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా డిమాండ్ నోటీసు కూడా మీకు జారీ చేయబడింది.

**షెడ్యూల్**
**తనఖా పెట్టిన /తాకట్టు పెట్టిన ఆస్తుల నిర్ధిష్ట వివరాలు దిగువ తెలియజేయబడినవి.**

| క్ర.సం. | చర | టైటిల్ హోల్డర్ పేరు |
|---|---|---|
| 1.<br>2. | స్టాక్స్ & బుక్ డెట్స్ తాకట్టు<br>ప్లాంట్ & మెషినరీస్, ఫర్నిచర్ & ఫిక్చర్స్ తాకట్టు | **M/s. సరిత టెక్స్‌టైల్స్**<br>**ప్రొప్రయిటర్: చిట్యాల సరిత** |

| క్ర.సం. | స్థిర | టైటిల్ హోల్డర్ పేరు |
|---|---|---|
| 1. | హనుమకొండ జిల్లా– 506142, కాజీపేట్ మండలం, మడికొండ, టెక్స్‌టైల్ పార్క్ వద్ద గల దానిలో ప్లాంట్ మరియు మెషినరీ మరియు 538.20 చ.గజాలు లేదా 450.00 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 179/1, ప్లాట్ నం. 216పై ఇండస్ట్రియల్ యూనిట్ కలిగిన భూమి మరియు భవనం కలిగిన ఆస్తి యావత్తు. రిజిస్ట్రేషన్ ఆఫీస్ వరంగల్ మరియు సరిహద్దులు: దక్షిణం: ప్లాట్ నం. 217, ఉత్తరం: 18.20 మీటర్ల వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నం. 193, తూర్పు: 12.20 మీటర్ల వెడల్పు రోడ్. | **M/s. సరిత టెక్స్‌టైల్స్**<br>**ప్రొప్రయిటర్: చిట్యాల సరిత** |

**తేది: 12-10-2023, ప్రదేశం: హనుమకొండ** — **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.**